కథ

# కన్నీటి వర్షం

శ్రీపతి

**భాస్కరరెడ్డి స్టాఫ్ రూమ్‌లో కూర్చుని చిట్‌ఫండ్ పైకం వసూళ్లలో నిండా మునిగి ఉన్నాడు. ఆ చిట్టీ నడపటం వల్ల అతడికి కమీషన్ వస్తుంది. అందరితో పాటు తన రెండు చిట్లకి డెవిడెండ్ వస్తుంది.**

ఆ నెల చిట్టీ పాడుకుంటే తప్ప దిక్కులేదు అన్న ఒత్తిడి ఉన్నవాళ్లకు సహాయపడుతున్నందుకు వారి మీద పెత్తనం, వారి గౌరవం రెండూ లభిస్తాయి. ఈ చిట్‌ఫండ్‌తో భాస్కరరెడ్డి ఆ పాఠశాల సిబ్బందికి పెద్ద దిక్కు అయినాడు, దాదాపు పదిహేను వందల మంది బాల బాలికలతో కళకళలాడుతున్న ఆ పాఠశాల పాతబస్తీలో ఒక సరస్వతీ మందిరమే. ఉదయం వందే మాతరం మొదలుకుని సాయంత్రం చివరి గంట పడేవరకు పిల్లల కోలాహలంతో, చదువులతో, ఆటలతో, పాటలతో ఆ మందిరంలో పూజలు జరుగుతున్నట్టుగానే ఉంటుంది.

రేపు ఆదివారం. ఎల్లుండి ప్రభుత్వపు సెలవు దినం. పెళ్లి చూపులుకోసం తలిదండ్రులు ఊరికి రమ్మన్నారు. బస్సులో పోతే ఊరు గంట దూరం. బడి విడిచిపెట్టిన వెంటనే బస్ డిపోకి పోవాలనుకున్నాడు అంజిరెడ్డి. భాస్కరరెడ్డితో ఒక మాట చెప్పేసి పోవాలనుకుంటే- చిట్టి పైకం వసూళ్లల్లో అతడు ఎవరితోనూ మాట్లాడటం లేదు.

గత నెల కొత్తగా ఉద్యోగంలో చేరిన డ్రాయింగ్ మాష్టరు- సూర్యప్రసాద్ తొలి వేతనం అందుకున్న సంతోషంలో పాఠశాల మొత్తం సిబ్బందికి తేనీటి విందు ఇచ్చాడు. ఆ విందారగించిన వెంటనే, చిట్టి దందాతో సంబంధంలేని టీచర్లు ఇండ్లకు వెళ్లి పోయారు. దాంతో స్కూల్ ప్రశాంతంగా ఉంది.


ఇప్పుడు చిట్టిపాట పది నిమిషాల్లో ఆరంభం అవుతుంది. ఆ చిట్టిదందాలో ఉన్నవాళ్లు మాత్రమే ఇప్పుడు ఆ స్టాఫ్ రూమ్‌లో చేరారు.

అంతా సవ్యంగా సాగిపోతున్న సమయంలో ఒక్కసారి పెద్ద పెద్ద అరుపులు మొదలయ్యాయి. భాస్కరరెడ్డి గొంతు చించుకుని ఒర్లుతున్నాడు. ఎవరిని ఉద్దేశించి ఒర్లుతున్నాడో ముందు ఎవరికీ అర్థం కాలేదు. అక్కడ పోగయిన సార్లు అంతా భాస్కరరెడ్డిని శాంతింపజేస్తున్నారు. అతడికి కోపం వస్తే పెద్ద ముప్పే రావచ్చునన్న భయం, వాళ్ల ముఖాల్లో కన్పిస్తున్నది.

'అది కాదు భాయి... కిందటిసారి నేను ఎత్తుకున్నాను చిట్టి? దాంట్ల రెండు వేల రూపాయలు తర్వాత ఇస్తానని పట్టుకున్నాడా? ఈసారి అది సర్దుకో అంటె కాదంటడు. అది బాకీ ఉంచుతాడంట... ఈ నెల నేను ఇచ్చుకోవాలంట. చిట్టి అవసరం ఉంటెకదా నేను పోటీపడి నష్టానికి పాడింది. ఇదేం దందరా భాయి...' అని అంజిరెడ్డి బాధపడుతున్నాడు.

కథ అర్థమయింది.

తనను శాంతింపజేస్తున్న సార్లను చీల్చుకుని, ముందుకు వచ్చి, అంజిరెడ్డి ముఖంలో ముఖం పెట్టి, కళ్లద్దాల కండ్లతో నిప్పులు కక్కుతున్నట్టు అంజిరెడ్డిని





ఉద్యోగంలో చేరిన కొత్తలో అంజిరెడ్డి అమాయకంగా ఉండేవాడు. తోటి సీనియర్ ఉపాధ్యాయలపట్ల ప్రేమతో ఉండేవాడు. నోటి నుండి మాట వచ్చేది కాదు. ఇతర సార్లు మాట్లాడుకుంటూ ఉంటే తెల్లబోయి చూసేవాడు. అట్లాంటివాడల్లా ఇప్పుడు భాస్కరెడ్డి మీదికి ఎదురు తిరగడం కొందరికి నవ్వు తెప్పించింది. గండిపేట నీళ్ల మహాత్యం...' అనుకున్నారు.

చూస్తూ 'నేను కాదన్నన... నేను కాదన్నన... చెప్పు... ఆ పైసలు తర్వాత అడ్జెస్ట్ చేస్తనన్న... ఇప్పుడు ఇదియ్యి అన్న... నీ దిమాక్‌గని ఖరాబయిందా? సోంచాయించవెందుకని?' భాస్కరెడ్డి గొంతు తగ్గించి నెమ్మదిగా, కరుగ్గా చెప్తున్నా... ఆ మాటలు కుక్క బొక్కల్ని నమిలినట్టుగా ఉన్నాయి.

భాస్కరెడ్డిని ఎదిరించగలిగిన ధైర్యం అంజిరెడ్డికి ఎక్కణ్నించి వచ్చింది అన్నది అక్కడ ఉన్న ఆ సార్లకు ఒకంతట అర్థం కాలేదు. ఏళ్ల నిరుద్యోగంతో పస్తులు బతుకు బతికి, ఉద్యోగంలో చేరిన్నాటికి బక్కచిక్కి రోగిష్టిలా ఉండేవాడు. ఇంకా ఏడాది కూడా నిండలేదు. ఇప్పుడు గొంతు పెగిల్చి భాస్కరెడ్డిని నిలదీసి అడుగుతున్న ధోరణి చూసి వాళ్లు విస్తుపోతున్నారు.

ఉద్యోగంలో చేరిన కొత్తలో అంజిరెడ్డి అమాయకంగా ఉండేవాడు. తోటి సీనియర్ ఉపాధ్యాయలపట్ల ప్రేమతో ఉండేవాడు. నోటి నుండి మాట వచ్చేది కాదు. ఇతర సార్లు మాట్లాడుకుంటూ ఉంటే తెల్లబోయి చూసేవాడు. అట్లాంటివాడల్లా ఇప్పుడు భాస్కరెడ్డి మీదికి ఎదురు తిరగడం కొందరికి నవ్వు తెప్పించింది. గండిపేట నీళ్ల మహాత్యం...' అనుకున్నారు.

భాస్కరెడ్డి చిట్టీదందాలో పడకురా భాయి అని మొదట్లో కొందరు సార్లు హెచ్చరించినప్పుడు, తన అవసరం ఒత్తిడి వల్ల చిట్టిలో తప్పనిసరై చేరవలసి వచ్చింది. సిటీలో నిరుద్యోగిగా రెండేళ్లు గడిపినప్పుడు చేసిన అప్పులూ, చేబదుళ్లూ చివరకు మిత్తీల్లోకి కూరుకుపోవాల్సి వచ్చింది. ఉద్యోగం అయితే వచ్చింది కదా. రెండు మూడేళ్లల్లో ఈ అప్పుల నుండి బైట పడవచ్చులే అని ఆశించాడు.

పేంట్ జేబుల్లో పెట్టుకున్న జీతం పైకం తీసి లెక్కపెట్టి తను ఇవ్వాల్సిన చిట్టి మొత్తం చేతిలో పట్టుకున్నాడు అంజిరెడ్డి. కన్నీళ్లు ఉప్పొంగుతుంటే ఆ పైకం భాస్కరెడ్డి చేతిలో పెట్టాడు. ఎవ్వరివేపు తిరిగి చూడకుండా గేటు దాటివచ్చి వొచ్చిందారి పట్టాడు.

వందకు నెలకు పది రూపాయలు వడ్డీ ఇచ్చుకోవటానికి సిద్ధపడినా అప్పు పుట్టని ఈ రోజుల్లో ఈ చిట్‌ఫండ్లతో ఆపదల్లో ఉన్నవాళ్లను భాస్కరెడ్డి ఆదుకుంటున్నాడు.

భాస్కరెడ్డి ఇంట్లో మరో మూడు చిట్టీలు నడుపుతున్నాడు. మాథ్స్ టీచర్ కావటం వల్ల స్కూల్‌లో విద్యార్థులకు భయమూ భక్తీ కూడా ఉన్నాయి. ఇంట్లో ట్యూషన్‌ల ఆదాయం అతడి జీతంకన్నా ఎక్కువే వస్తుంది.

భాస్కరెడ్డి అతనిలోని చిరుతపులిలా కన్పిస్తాడు. నెలాఖరు వేతనాల రోజున తప్పించి, మిగిలిన రోజుల్లో అతడు ఎవరితోను కల్పించుకోడు. తన పనేదో తనది.

చిట్టి పాడుకోవడం కోసం ఎదురు చూస్తున్నవాళ్లల్లో రఘురామ్ కన్పించలేదు. జీతం ముందే తీసుకుని మిత్తీలవాళ్ల కంట పడకుండా ముందే వెళ్లిపోయినట్టున్నాడు. లేక స్కూల్‌లోనే ఎక్కడన్నా ఉన్నాడో ఏమో... చిట్టీ పాట మొదలయ్యేవేళకి వస్తాడో ఏమో... లేదా వేరేవాళ్లతో చిట్టి పాడించుకుని తాను తీసుకునే ఏర్పాటు చేస్తున్నాడో ఏమో...


స్టాఫ్ రూమ్‌లోని గోడ గడియారం స్టార్ట్ స్టార్ట్ స్టార్ట్ స్టార్ట్ స్టార్ట్ అన్నట్టు 5 గంటలు కొట్టింది.

చిట్టిపాట దాంతో మొదలయింది.

ఆ చిట్టీ కోసం అక్కడ కూర్చున్న శేఖరెడ్డి ఎవ్వరి ముఖాలనీ చూడకుండా, మోయలేని బరువుని మోస్తూ అలసిపోయినట్టూ, బతుకంటే భయపడిపోయినట్టూ, జిడ్డోడుతున్న ముఖంతో ఒకసారి ఆశగా భాస్కరెడ్డిని చూశాడు. చిట్టీలో చేరిన మొదటి నెల నుండి కూడా చిట్టీ పాడుతూనే ఉన్నాడు.

భాస్కరెడ్డితో పాటే నాలుగేళ్ల కిందట ఉద్యోగంలో చేరిన శేఖరెడ్డి అతడికి తెలీకుండానే జారుడు మెట్లమీద అడుగులు పడి, క్రిందికి... ఇంకా క్రిందికి... జారిపోతున్నాడు. జీవితం వైకుంఠపాళీలో పాము నోట్లో పడి క్రింది గడిలో చతికిలబడినట్టుగా ఉందే తప్ప తన బతుకులో ఏ మార్పూ లేదు.

శేఖరెడ్డి గొంతు పెగిలింది.




'పన్నెండు వేలు' ఉమాబాల.

'పదమూడు వేలు' నర్సింహా.

ఇవేళ చిట్టీ పాడుకుంటేనే తప్ప ఇంటికి వెళ్లలేడు.

పెళ్లికాక పూర్వం ఈ అప్పులవాళ్లను తప్పించుకోవడం కోసం రాత్రిళ్లు స్నేహితుల దగ్గరో, బంధువుల దగ్గరో పండుకునేవాడు. ఇప్పుడా ఈ పల్లెటూరి అమ్మాయి అన్నపూర్ణ కొండంత నమ్మకంతో వచ్చి తోడుగా తనతో బతుకుతున్నది. పెళ్లి ఇప్పుడప్పుడే వద్దని ఎంత చెప్పినా, ఎంత పోట్లాడినా, అమ్మా నాన్న... బంధువులూ... ఒప్పుకోలేదు. పెళ్లి చేశారు. తర్వాత ఆ అమ్మాయిని తీసుకునివచ్చి ఇక్కడ విడిచిపెట్టి వెళ్లారు. ఇప్పుడు ఇంటికి తప్పనిసరిగా వెళ్లాలి.

ఈ నెల చిట్టీ తనకి ఇప్పించమని భాస్కరరెడ్డిని బతిమాలుకున్నాడు.

'పద్నాలుగు వేలు...' శేఖర్రెడ్డి.

'పద్నాలుగు వేల అయిదు వందలు' ఉమాబాల.


ఈ చిట్టీ పాడి ఆ మొత్తం రఘురామ్‌కి ఇవ్వాలని ఉమాబాల ఉద్దేశం. ఆమె నిన్న ఆస్పత్రికి పోయి రఘురామ్ భార్యను చూసి రెండు వేల రూపాయలు రఘురామ్ చేతిలో పెట్టి వచ్చింది. గవర్నమెంట్ ఆస్పత్రే అయినా డబ్బు కావాలి. పదిహేను రోజులుగా రఘురామ్ సెలవు మీదే ఉన్నాడు. ముందు డాక్టర్లు తల్లి ప్రాణానికి ప్రమాదం అన్నారు. ఇప్పుడు ఆ ప్రమాదం తప్పిపోయింది. నాలుగయిదు రోజుల్లో ఆమెని డిశ్చార్జ్ చేస్తారు.

ధైర్యం తెచ్చుకున్నాడు నర్సింహా. ఇప్పుడు నెమ్మదిగా అతడి చూపు ఉమాబాల మీద పడింది. ప్రాధేయపడుతున్నట్టుగా... అయితే ఆమె అతడిని చూడలేదు.

ఆ స్కూల్లో ఉన్న పదకొండుగురు పెళ్లి వయసు మేడమ్‌లలో... అందాల సుందరి ఉమాబాల. ప్రపంచ సుందరి ఆమె కాలి గోటికి సరిపోదు అన్పిస్తుంది. ఎత్తయిన మనిషి. శ్వేతజాతి స్త్రీల శరీర ఛాయ. శృంగారం తొణికిసలాడుతున్న పూర్ణ యౌవనం. చూపుల్లో పసివాళ్ల అమాయకత్వం. ముగ్ధమోహనమైన స్నిగ్ధ రూపం.

నర్సింహాకు ఈ ఉపాధ్యాయ వృత్తి బొత్తిగా ఇష్టంలేదు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలు, బ్యాంక్ ఉద్యోగ ప్రయత్నాలు సాగిస్తున్నాడు. వాటిల్లో తనకు మంచి ఉద్యోగమే వస్తుందని భరోసాతో ఉన్నాడు. అయితే ఇప్పుడూ... ఉమాబాల సౌందర్యం చూట్టానికే ఇక్కడ ఈ ఉపాధ్యాయుడుగా సాగవచ్చు...అనుకుంటున్నాడు. పెద్ద ఉద్యోగాలు వచ్చినా అతడికి ఈ ఉద్యోగం విడిచిపెట్టాలని ఇప్పుడు లేదు.

***శేఖర్రెడ్డి ఇంటికి వెళ్లటానికి భయపడి రాత్రి పన్నెండు గంటల వరకు రోడ్ల మీద తిరిగి ఓ స్నేహితుని గదికి వెళ్తే తాళం. ఇంటికి వెళ్లాలంటే అప్పులవాళ్ల భయం. నెల కిందటే ఇల్లు మారినా, ఈ కొత్త ఇంటిని కూడా వాళ్లు కనిపెట్టేశారు. చుట్టుప్రక్కలవాళ్ల మధ్య అవమానం.***



ఏమో... తన ఆరాధన ఆమెలో ప్రతిస్పందించకపోతుందా?

ఉమాబాల ఈ ప్రపంచాన్ని పట్టించుకునే మనిషిలా కన్పించదు సరికదా తనకు శరీరం ఉన్న సోయి కూడా ఆమెకి ఉండదు. పురాణ పాత్రలు, దేవకన్యలు గుర్తొస్తారు. ఈ పాఠశాలలోని మొత్తం పదిహేను వందల మంది పిల్లలు అంతా తన పిల్లలే అన్నట్టుగా ఉంటుందామె తీరు. ఆమె ఉపాధ్యాయ వృత్తికి ఈ మాతృత్వ శోభ మరింత అందాన్ని తెచ్చిపెట్టింది.

బొమ్మా బొరుసు లాటరీలో ఈసారి నర్సింహాకు వచ్చింది చిట్టీ.నర్సింహా బొమ్మ.

***

అర్ధరాత్రి రెండు గంటలు... అనుకోకుండా ఉరుములతో మెరుపులతో వర్షం. కోఠీ పార్కులో పండుకున్న ఇల్లూ వాకిలీ లేని దిక్కులేని వాళ్లంతా... వాళ్లల్లో నలుగురయిదుగురు ఆడవాళ్లు కూడా ఉన్నారు. పేవ్‌మెంట్స్ వేపు పరుగుతీశారు.

శేఖర్రెడ్డి ఇంటికి వెళ్లటానికి భయపడి రాత్రి పన్నెండు గంటల వరకు రోడ్ల మీద తిరిగి ఓ స్నేహితుని గదికి వెళ్తే తాళం. ఇంటికి వెళ్లాలంటే అప్పులవాళ్ల భయం. నెల కిందటే ఇల్లు మారినా, ఈ కొత్త ఇంటిని కూడా వాళ్లు కనిపెట్టేశారు. చుట్టుప్రక్కలవాళ్ల మధ్య అవమానం. దాంతో ఈ పార్కు చేరుకున్నాడు. ఈ పార్కు పెళ్లి కాకముందు కూడా అతడికి అలవాటే. ఇంటికి వెళ్లటానికి భయం. అప్పుడు విచారం లేదు. ఒంటరివాడు. కాని ఇప్పుడు ఇంట్లో భార్య ఒక్కతే. ఎంత ఏడుస్తుందో... వెతుకుతుందో...కోఠీ పార్కు నుండి ఆంధ్రా బ్యాంక్ దాటుకుంటూ తడుస్తూ కామత్ హోటల్‌వేపు అందరితో పాటు పరుగు తీశాడు. వర్షంలో మొత్తం తడిచిపోయాడు. అక్కడ పేవ్‌మెంట్ మీద బిచ్చగాళ్లూ, కుష్టురోగులూ, దిక్కులేనివాళ్లూ, వృద్ధులూ గోనెపట్టాలు, న్యూస్‌పేపర్లూ పరుచుకుని పడుకున్నవాళ్లతో- ఎక్కడా నుంచోటానికి సైతం చోటు లేదు.

చివరకు ఓ షాప్ షట్టర్ దగ్గర మెట్టు మీద కూర్చున్నాడు శేఖర్రెడ్డి.

తనకు పది గజాల దూరంలో పిల్లర్‌కి ఆనుకుని సిగరెట్ తాగుతూ.. రఘురామ్. స్ట్రీట్‌లైట్ వెల్తురులో ఆ ముఖం గుర్తుపట్టాడు... శేఖర్రెడ్డి. వెంటనే అక్కడ నుండి లేచిపోయాడు శేఖర్రెడ్డి.

రఘురామ్ తనని చూడలేదు. గుర్తుపట్టలేదు. పేవ్‌మెంట్ రెండో చివరకు నడిచాడు. అక్కడి నుండి ఎక్కడికి పోవాలో తెలీదు. వర్షం. రఘురామ్ సిగరెట్ వెలుతురు కన్పిస్తున్నది.

వాన తగ్గకుండా కురుస్తున్నది.

ఇప్పుడు శేఖర్రెడ్డి కళ్లల్లోంచి వర్షం కురవసాగింది.